

# మనం
## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం । 3 । ఏప్రిల్ । 2025 పేజీలు: 5

ఆస్తిపన్నులో

# ఐదు శాతం రాయితీ

**మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి**



దుబ్బాక, ఏప్రిల్ 02, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ఎర్లీ బర్డ్ ఇన్సెంటివ్ ద్వారా ఆస్తి పన్నులో 5% రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కావున ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ఆస్తిపన్నులు మునిసిపల్ ఆఫీస్ లో గాని, ఆన్లైన్ ద్వారా గాని, లేదా బిల్ కలెక్టర్‌కి చెల్లించి రశీదు పొందాలని సూచించారు. ఈ అవకాశం ఏప్రిల్ 30వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు.

# ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**సన్నబియ్యం పంపిణీతో తప్పనున్న దళారీల బెడద**

**15వ వార్డులో సన్నబియ్యం పంపిణీ**

**రాష్ట్ర కిసాన్ సెల్ కన్వీనర్ నాయిని నరసింహా రెడ్డి**




సిద్దిపేట, ఏప్రిల్ 02, మనం న్యూస్ ప్రతినిధి: సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అధికారంలోకి వచ్చిన నాటి నుండే అన్ని హామీలు అమలు చేస్తూ ముందుకు సాగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ కన్వీనర్ నాయిని నరసింహారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పథకాన్ని బుధవారం రోజున సిద్దిపేట పట్టణంలోని 15వ వార్డు ఇమాంబాద్ లో కౌన్సిలర్ పాతూరి సులోచన శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నాయిని సురేందర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో దేశ వ్యాప్తంగా ఏ ప్రభుత్వం తీసుకోని ఒక ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకొని నేడు ప్రతి పేదవారికి సైతం సన్నబియ్యం అందించే నిర్ణయం తీసుకొని అమలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం అన్ని హామీలు అమలు చేసే దిశగా కృషి చేస్తూ ప్రజలకు భరోసానిస్తుందన్నారు. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో కనీసం ఒక్క రేషన్ కార్డు

-మిగతా 2లో



## రేషన్ బియ్యం ఇస్తుంది కేంద్ర ప్రభుత్వమే

**ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి**

కొండపాక, ఏప్రిల్ 02, మనం న్యూస్: రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ కేంద్ర ప్రభుత్వమే ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుందని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు నీల సత్యం అన్నారు. బుధవారం ఖమ్మంపల్లి గ్రామంలో పౌర సరఫరాల దుకాణానికి అక్కడున్న లబ్ధిదారులకు ఇస్తున్న సన్నబియాన్నీ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ ఇవ్వడం జరుగుతుందని లబ్ధిదారులకు వివరించారు. రేషన్ బియ్యం తీసుకుంటున్న కుటుంబాలకు రేషన్ షాప్ వారు ఇస్తున్న స్లిప్ పై ఉన్న వివరాలను లబ్ధిదారులకు వివరించి అసలు

-మిగతా 2లో

## సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తపడాలి

-బెట్టింగులకు పాల్పడి నష్టపోవద్దు

-సైబర్ క్రైమ్ ఏసిపి శ్రీనివాస్

2






# రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

-ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

-ఈనెల 7న జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా

-రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు రాంలింగారెడ్డి

సిద్దిపేట, ఏప్రిల్ 02, మనం న్యూస్ ప్రతినిధి: అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిద్దిపేట జిల్లా రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు మారెడ్డి రాంలింగారెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేసి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రైతులను రుణమాఫీ చేసి ఆదుకుంటామని హామీ ఇచ్చిన

-మిగతా 2లో




# రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం నేటికీ దాన్ని పూర్తిగా అమలు చేయకుండా ఆచరణలో విఫలమైందన్నారు. రైతు భరోసా కోసం రైతులు వేల కళ్లతో ఎదురు చూస్తున్నారని, అయినప్పటికీ ప్రభుత్వానికి కనబడడం లేదన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ ఈనెల 7వ తేదీన జిల్లా కలెక్టరేట్ ముందు జిల్లా రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పన్యాల విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అయిలేని మల్లికార్జున రెడ్డి, నాయకులు సామల రాజేశం, మోతుకుల లక్ష్మణ్, యాదం రావు, తిరుపతి రెడ్డి, కొలనుపాక భూపతి రెడ్డి, పోతుగంటి వెంకట్, రాంరెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం ఇస్తుంది కేంద్ర ప్రభుత్వమే

మొదటి పేజీ తరువాయి

నిజాలను , ప్రజలకు తెలపడం జరిగింది. నేడు కేంద్ర ప్రభుత్వం ఒక వ్యక్తికి ఐదు కేజీల బియ్యం ఇస్తే ఒక కేజీ బియ్యం మాత్రం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని,

ఇచ్చేదే ఒక కేజీ దాన్ని మొత్తం మేమే ఇస్తున్నట్లు ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ అసత్య ప్రచారాలు బంద్ చేసి మీ ముఖ్యమంత్రికి ఈ ప్రజల మీద, ఈ పేదవారి మీద ప్రేమ ఉంటే ముందు ఈ 10 సంవత్సరాల కాలంలో పెండింగ్లో ఉన్న రేషన్ కార్డులు లబ్ధిదారులకు ఇవ్వాలని సూచించారు. లబ్ధిదారులను గుర్తించినట్లయితే కేంద్ర ప్రభుత్వం ఇవ్వనికి సిద్ధంగా ఉంది మీకు నిజంగా ప్రజల మీద చిత్తశుద్ధి ఉంటే ముందుగాల కొత్త రేషన్ కార్డులు లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ అసత్య ప్రచారాలు మానుకోవాలని నిజాలను ప్రజలకు తెలపాలన్నారు ఈ కార్యక్రమంలో మండల, ఉపాధ్యక్షులు బుడిగ బాలకిషన్, కూరెళ్ల అభిలాష్ రెడ్డి, ఉప్పరి ఆంజనేయులు, జీరా నరసింహులు, చొప్పరి సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

కూడా ఇవ్వలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే నూతన రేషన్ కార్డుల మంజూరి, నూతన సభ్యులను చేర్చడం వంటి కార్యక్రమాలు చేపట్టి ప్రతి పేదవాడి కడుపు నింపే ప్రయత్నం చేస్తుందన్నారు. దీన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ప్రజలను మభ్య పెడుతూ వివిధ ఆరోపణలు చేస్తున్నాయని, కానీ వాటిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ ఆశయ్య, శేఖ ర్, రాధారం కర్ణాకర్, బచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.




**-గణేష్ నగర్ లో**

36వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కెమ్మసారం రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో స్థానిక గణేష్ నగర్ లో లబ్ధిదారులకు మాజీ జిల్లా అధ్యక్షులు బొమ్మల యాదగిరి, యువజన కార్యదర్శి పూజల గోపికృష్ణ, రాష్ట్ర మైనార్టీ వైస్ చైర్మన్ ఎం.డి. ఖలీమొద్దీన్ లతో కలిసి సన్నబియ్యం పథకం ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఉగాది పర్వ దినాన సన్నబియ్యం పథకం ప్రారంభించి నేడు లక్షల కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. మొన్నటి వరకు కనీసం రేషన్ కార్డు జాబితాలో పేరు కూడా లేని వారు నేడు ప్రభుత్వ పథకాన్ని పొందగలుగుతున్నారంటే అది కేవలం సీఎం రేవంత్ రెడ్డి చొరవే అన్నారు. విడతల వారీగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాహబ్, ఎర్ర మహేందర్, దేశెట్టి నరేష్, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**- ములుగులో...**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పథకాన్ని ములుగు మండల పరిధిలోని బైలంపూర్ గ్రామంలో బుధవారం రోజున ములుగు తహసీల్దార్ ఆరిఫా నేతృత్వంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారులకు సమయానుసారంగా సన్నబియ్యం పంపిణీ చేయాలని సూచించారు. సన్నబియ్యం పంపిణీ ద్వారా బియ్యం తప్పుదోవ పట్టే అవకాశం ఉండదని, దీని ద్వారా ఎంతో మంది పేదలు ఆనందంగా కడుపునిండా తినగలుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ల

# సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తపడాలి

**-బెట్టింగులకు పాల్పడి నష్టపోవద్దు**

**-సైబర్ క్రైమ్ ఏసిపి శ్రీనివాస్**

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 02, మనం న్యూస్: రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండి సైబర్ నేరాలకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలని సిద్దిపేట సైబర్ క్రైమ్ ఏసిపి శ్రీనివాస్ అన్నారు. సైబర్ జాగృక్ దివస్ సందర్భంగా సైబర్ నేరాలపై ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆన్లైన్ బెట్టింగ్ తదితర అంశాల గురించి అగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ ఐపిఎల్ టికెట్ స్కామ్ లు, బెట్టింగ్ యాప్ లు, డిజిటల్ అరెస్ట్ వంటి వాటిపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండి సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేసి సమాచారం అందించాలని తెలియజేశారు. వ్యక్తిగత సమాచారం అపరిచిత వ్యక్తులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వవద్దని సూచించారు. సోషల్ మీడియాకు వీలైనంత వరకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ షాబా, వన్ టౌన్ ఇన్ స్పెక్టర్ వాసుదేవరావు, షీ టీమ్ సిబ్బంది లక్ష్మీనారాయణ, ప్రవీణ్, మమత తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ సభ పోస్టర్ ఆవిష్కరణ

మిరుదొడ్డి, ఏప్రిల్ 02, మనం న్యూస్: గద్దర్ పై కాల్పులు జరిపిన దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం మిరుదొడ్డి మండల పరిధిలోని లింగుపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ సభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాయుద్ధ నౌక గద్దర్ పై కాల్పులు జరిగిన ఏప్రిల్ 6న ప్రశ్నించే గొంతుల పాలకుల అణిచివేతపై నిరసన సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 6న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగుపల్లి అంబేద్కర్ సంఘం నాయకులు బాల్ నర్సు, నర్సింలు, మహేష్, రాజు, బిక్షపతి, బాల్ రాజు, నర్సింలు తదితరులు ఉన్నారు.



# అరెస్టులకు నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

కొండపాక, ఏప్రిల్ 2, మనం న్యూస్: యూనివర్సిటీ భూముల వేలం పాటను ఆపాలని నిరసన తెలియచేసిన సిపిఎం నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తు బుధవారం కొండపాక మండల వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు .ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాలనర్సయ్య మాట్లాడుతూ హెచ్.సి.యు భూములను అమ్ముకోవడం దుర్మార్గమని, తెలంగాణ రాష్ట్ర అధికార కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుసుకొని యూనివర్సిటీ భూములను అమ్మేసే కార్యక్రమాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అరెస్టులతో, నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని యూనివర్సిటీ భూములను అమ్ముకునే చర్యను మానుకోవాలని విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో విద్యార్థి సంఘాలను, ప్రజాసంఘాలను, వామపక్ష పార్టీలను కలుపుకొని రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యమాలుచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కనకచారి, కనకయ్య,మల్లేశం,ఎల్లయ్య,సిఐటియు నాయకులు బి.కొమురయ్య,శ్రీనివాస్, రాజు,వెంకటయ్య,పరుశరాములు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిద్దాం

## మున్సిపల్ ఛైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్సు

సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 02, మనం న్యూస్: రజాకార్లను ఎదురించి విజయం సాధించిన సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిద్దామని సిద్దిపేట మున్సిపల్ ఛైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్సు అన్నారు. సిద్దిపేటలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతిని పాపన్న చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అసోసియేషన్ అధ్యక్షులు పల్లె బాలకిషన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాపన్న గౌడ్ విగ్రహానికి మున్సిపల్ ఛైర్మన్ మంజుల రాజనర్సు పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ పాపన్న గౌడ్ వర్ధంతిని అధికారికంగా ప్రభుత్వం, అధికారులు నిర్వహించకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పాపన్న గౌడ్ విగ్రహాన్ని అందంగా అలంకరించి విగ్రహం వద్ద కార్యక్రమాన్ని చేపడితే ఇప్పటి ప్రభుత్వం పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని కేవలం కార్యాలయానికే పరిమితం చేసి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద ఎలాంటి కార్యక్రమాన్ని చేపట్టకపోవడం విచారకరమన్నారు. ఈ సందర్భంగా పాపన్న సేవలను వారు కొనియాడారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అసోసియేషన్ అధ్యక్షులు పల్లె బాలకిషన్ గౌడ్ మాట్లాడుతూ బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలన్నారు. తెలంగాణలో మొగల్ సైన్యాన్ని, రజాకార్లను ఎదురించి గోల్కొండ కోటను ఏలిన స్వయం పాలకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అనగోని వినోద్, వడ్లకొండ సాయి, సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లాల్, నేతలు మార్క శ్రీనివాస్, పల్లె సునీల్, గాదగోని సత్యం, పల్లె చంద్రశేఖర్, అన్నగోని నారాయణ, గుండు శ్రీను, గుర్రం బాల్ రాజు, ముంద్రాతి రాజు, బాలగోని నర్సింలు, గాదగోని రాజేశం, పుల్లూరి సత్యం, పల్లె హరి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# అలయన్స్ క్లబ్ నూతన గవర్నర్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు






సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 02, మనం న్యూస్: అలయన్స్ క్లబ్ సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గ పదవి బాధ్యతలు తీసుకోవడంలో భాగంగా మొదటి రోజు నూతన గవర్నర్ గందె ఈశ్వర్ చరణ్ ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు నిర్వహించారు. బుధవారం రోజున వారి స్వగృహంలో మొదటి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులోభాగంగా వేదమూర్తులచే జ్యోతి ప్రజ్వలన చేసి గణపతి పూజ అనంతరం షడ్రుచులతో కూడిన పచ్చడి , స్వీటు సభ్యులందరికీ అందజేశారు. రెండవ సేవా కార్యక్రమంలో భాగంగా సభ్యులందరూ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద 300 మంది పేద ప్రజలకు అన్నదానము, పండ్లు, బన్నులు పంపిణీ చేసారు. అంతకు ముందు గవర్నర్ దంపతులను సభ్యులందరూ కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతన జిల్లా గవర్నర్ ఈశ్వర్ చరణ్, కార్యవర్గము , ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ ఆత్మ రాములు, సౌత్ మల్టిపుల్ వైస్ చైర్మన్ మోరా అంజయ్య, నూతనముగా సౌత్ మల్టిపుల్ జాయింట్ పీ.ఆర్.ఓ బాధ్యతలు తీసుకున్న ఇమీడియట్ పాస్ట్ గవర్నర్ బాలచంద్రం , పూర్వ గవర్నర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు.




# హెచ్‌సియు భూముల వేలం ఆపాలి

## అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను విడుదల చేయాలి

## సిపిఎం పార్టీ, ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దహనం

కొమురవెల్లి, ఏప్రిల్ 02, మనం న్యూస్: హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూముల వేలంపాటను ఆపాలని ప్రశ్నించిన విద్యార్థులు, సిపిఎం నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్ డిమాండ్ చేశారు.

సిపిహా నాయకులు, విద్యార్థుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం కొమురవెల్లి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంచా గచ్చిబౌలిలోని 400 ఎకరాల యూనివర్సిటీకి సంబంధించిన భూములను ప్రభుత్వం వేలంపాటను తక్షణమే ఆపి విశ్వవిద్యాలయానికి భూములను అప్పగించాలని డిమాండ్ చేశారు. భూమిలోకి కార్పొరేట్ శక్తులు ప్రవేశిస్తే పర్యావరణం దెబ్బతింటుందని జీవ వైవిధ్యం నాశనం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో నూతన భవనాలు వసతి గృహాలు కోర్సులు తదితర అనేక అవసరాలకు ఉపయోగపడే భూములను విశ్వవిద్యాలయానికే కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ప్రజల న్యాయమైన డిమాండ్ ను ఆలోచన చేయకుండా ప్రశ్నించిన విద్యార్థులను రాజకీయ పార్టీలను నిరంకుశంతో అణచివేస్తుందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని 400 ఎకరాల భూమి హెచ్ సి యు కు అప్పగించాలని, రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా అరెస్టులు చేసిన సిపిఎం నాయకత్వాన్ని విడుదల చేసి విద్యార్థులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా మండల కమిటీ సభ్యులు బద్దిపడిగ కృష్ణారెడ్డి ఉల్లంపల్లి సాయిలు తాడూరి మల్లేశం సార్ల యాదయ్య కనుగుల రాజు తాడురి నరేష్ మ్యకల కృపాకర్ ఎస్ ఎఫ్ ఐ డివిజన్ మండల కార్యదర్శులు తాడూరి భరత్ కుమార్ కర్రోల లెనిన్ రాజ్ కొమ్ము చందు సాయి ఎదులా సమీర్ తదితరులు పాల్గొన్నారు.



# సిద్దిపేట కమ్యూనికేషన్ ఇన్‌స్పెక్టర్‌గా శ్యామ్ సుందర్

సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 02, మనం న్యూస్: సిద్దిపేట కమిషనరేట్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ (సీఐ)గా జె. శ్యాంసుందర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు బుధవారం రోజున సిద్దిపేట కమిషనరేట్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన జె. శ్యాంసుందర్ సీ.పీ. డా.బి. అనురాధను మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సీ.పీ. ఆయనను అభినందించి కమిషనరేట్ పరిధిలో కమ్యూనికేషన్ వ్యవస్థను మరింత మెరుగుపరచాలని సూచించారు. నిరంతరం అందుబాటులో ఉండి పోలీస్ శాఖకు సేవలందించాలని అన్నారు.

# నేడు కూరగాయల అంగడికి వేలంపాట

మిరుదొడ్డి, ఏప్రిల్ 02, మనం న్యూస్: అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని భూంపల్లి గ్రామంలో నేడు కూరగాయల అంగడికి వేలంపాట నిర్వహించడం జరుగుతుందని గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్ తెలిపారు. బుధవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నేడు ఉదయం 9:30 గంటలకు వారసంత వేలంపాట నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు రూ.1000 డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొనాలని సూచించారు.

# సిద్దిపేట జిల్లా మిషన్ భగీరథ ఎస్.ఈ.గా వెంకట్ రెడ్డి

సిద్దిపేట, ఏప్రిల్ 02, మనం న్యూస్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా నూతన మిషన్ భగీరథ సూపరిండెంట్ ఇంజినీర్ (ఎస్ ఈ) గా పి. వెంకట్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరిని బుధ వారం మర్యాద పూర్వకంగా కలసీ మొక్కను అందజేశారు. ఈ ఈ సందర్భంగా వేసవి కాలంలో ఎక్కడా కూడా ప్రజలకు తాగు నీటి సమస్యలు తలెత్తకుండా పని చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఈ.కి సూచించారు. గతంలో మహబూబ్ నగర్ జిల్లా గ్రిడ్ ఈఈగా విధులు నిర్వహించి పదోన్నతి పొంది జిల్లాకు వెంకట్రెడ్డి విచ్చేశారు. ఇదివరకు ఎస్ఈ గా పనిచేసిన శ్రీనివాస్ చారి పదవి విరమణ పొందారు.



# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

**మండల కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి రాజు గౌడ్**

కొమురవెల్లి, ఏప్రిల్ 02, మనం న్యూస్: మండల కేంద్రంలోని నూతన కమిటీ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తాళ్లపల్లి రాజు గౌడ్ తో పాటు పలువురు గౌడ సంఘ సభ్యులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి రాజు గౌడ్ మాట్లాడుతూ 16వ శతాబ్దం నాటి బహుబలి విప్లవ యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, సామాజిక హక్కుల కోసం పోరాడిన ఘనత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కే దక్కుతుందని అన్నారు. 400 వందల ఏళ్ళు దాటిన ఆయన పేరు తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాడని తెలంగాణ బహుజన ఆత్మగౌరవాన్ని ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక అని అన్నారు. పాపన్న ఆశయాలు కొనసాగిస్తూ గౌడ కులస్తులు ఐకమత్యంతో ముందుకు సాగాలని కోరారు.





ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు గౌడ్, గౌరవ అధ్యక్షులు బత్తిని యాదగిరి గౌడ్, దొడ్ల విష్ణుమూర్తి గౌడ్, ఉపాధ్యక్షులు ముత్యం, పరశురాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి శివలింగు రమేష్ గౌడ్, ఇంచార్జ్ కోశాధికారి బత్తిని నర్సింలు గౌడ్, మండల యూత్ అధ్యక్షులు కొయ్యడ నరేష్ గౌడ్ దొడ్లే స్వామి గౌడ్ మండల ఉపాధ్యక్షులు తాళ్లపల్లి వెంకట్ గౌడ్, కోశాధికారి జనగాం శ్రీకాంత్ గౌడ్ బొంగోని నర్సింలు గౌడ్ ముత్యం కరుణాకర్ గౌడ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ముత్యం వెంకటేష్ గౌడ్ దొమ్మట రమేష్ గౌడ్ బాలర్స్ గౌడ్ ముత్యం శేఖర్ గౌడ్, మంతపురి చంద్రం గౌడ్ బాలరాజ్ గౌడ్ ముత్యం స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మిరుదొడ్డి, ఏప్రిల్ 02, మనం న్యూస్: పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట్ స్వామి గౌడ్ అన్నారు. బుధవారం అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పేదలకు సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్, కూడవెల్లి డైరెక్టర్ యాదగిరి, కాంగ్రెస్ నాయకులు బాలమల్లు, బాబు, బాలా గౌడ్, మహేష్ గౌడ్ తోపాటు తదితరులు ఉన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో వాహనాలు దగ్ధం





సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 02, మనం న్యూస్: షార్ట్ సర్క్యూట్ తో వాహనాలు దగ్ధమైన సంఘటన రంగధాంపల్లి ప్రాంతంలో బుధవారం చోటుచేసుకుంది. మారుతి నగర్ లో నివాసముండే బెల్లంకొండ వెంకటేశ్వర్ రావు ఇంట్లో బుధవారం తెల్లవారుజామున 12.30 గంటల సమయంలో విద్యుత్ మీటర్ల వద్ద ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి ఆ మంటలు కారు, ఇతర వాహనాలకు వ్యాపించి ఒక కారు, మూడు ద్విచక్ర వాహనాలు పూర్తిగా కాలిపోయాయి. అదే విధంగా క్రింద పోర్షన్ యొక్క డోర్లు, (03) ఎలక్ట్రిసిటీ మీటర్లు, వైర్లు, బోర్ స్టార్టర్, డ్రైనేజి పైపులు పూర్తిగా కాలిపోగా ఫ్లోరింగ్ బండలు, పార్కింగ్ స్లాబ్, గోడలు ఇతరత్రా సామాగ్రి దెబ్బతిన్నాయి. దీన్ని చుట్టు ప్రక్కల వారు గమనించి పోలీస్, ఫైర్, ఎలక్ట్రిసిటీ వారికి సమాచారం ఇచ్చి సకాలంలో మంటలు చల్లార్పారు. దానితో సుమారు 15 లక్షల వరకు ఆస్థి నష్టం జరిగిందని ఫిర్యాదుదారు బెల్లంకొండ వెంకటేశ్వర్ రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పరిశోదన ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.



## నిరుపేదలందరూ సన్నబియ్యం తినాలి

**మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు**


దౌల్తాబాద్, ఏప్రిల్ 02, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నిరుపేదలందరూ సన్న బియ్యం తినాలనే గొప్ప ఆలోచనతో రాష్ట్రమంతా సన్నబియ్యం పథకం పంపిణీ చేస్తున్నామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డ్ దారులకు ఒక్క కార్డుకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నామన్నారు. పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని అన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని,తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులలో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని, చరిత్రలో నిలిచిపోయే పథకమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బండారు లాలు,పడాల మల్లేశం,సంపత్ రెడ్డి పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నేటి రాజ్యాంగ పరిరక్షణ యాత్రను విజయవంతం చేయాలి

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి**

**- తొగుట నుండి కాన్గల్ వరకు కొనసాగనున్న పాదయాత్ర**



తొగుట, ఏప్రిల్ 02, మనం న్యూస్: నేడు తొగుట మండల కేంద్రంలో ప్రారంభం కానున్న జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమన్ని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు గురువారం ఉదయం 8 గంటలకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా దుబ్బాక నియోజకవర్గాలోని తొగుట మండల కేంద్రం నుండి కానుగల్ గ్రామం వరకు పాదయాత్ర చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతారని, మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, జిల్లా, మండల నాయకులు, యూత్ కాంగ్రెస్, పార్టీకి సంబంధించిన అన్ని అనుభంద సంఘాల నాయకులు, ఇందిరమ్మ కమిటీల సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పెద్దశంకరంపేట ఎస్సై శంకర్**




పెద్దశంకరంపేట ఏప్రిల్ 2 మనం న్యూస్ : ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పెద్దశంకరంపేట ఎస్సై శంకర్ తెలిపారు. బుధవారం పెద్దశంకరంపేట బస్టాండ్ ప్రాంగణంలో ప్రజలకు సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. బెట్టింగ్ యాప్స్ కు బానిసలు అయ్యి ప్రజలు మోసపోవద్దని ముఖ్యంగా యువత ఐపీఎల్ లో బెట్టింగ్ లు పెట్టి మోసపోయి డబ్బులు కోల్పోతున్నారని అన్నారు.. గుర్తు తెలియని లింకులను ఓపెన్ చేయకూడదని పాస్వర్డ్‌ను ఎవరికి షేర్ చేయకూడదని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎస్సై శంకర్ పోలీస్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు..

# నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి**

**- చందాపూర్‌లో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ**



తొగుట, ఏప్రిల్ 02, మనం న్యూస్: రాష్ట్రంలోని నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన కొనసాగిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని తొగుట మండలంలోని చందాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కం స్వామి ప్రారంభించి లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తామని తెలిపారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆత్మకూరి రాజు, చందా సత్తయ్య, మాజీ సర్పంచ్ బెజగమ కిష్టయ్య, తాజా మాజీ ఉపసర్పంచ్ తుప్పతి రామచంద్రం చందనేని యాదయ్య, ఎనుముల స్వామి, జనగామ కోమేష్ గౌడ్, అత్మకురి శ్రీకాంత్ నర్సింలు, రాజా గౌడ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## బార్ అసిసోయేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం

**ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి**

సిద్దిపేట, ఏప్రిల్ 02, మనం న్యూస్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా కోర్టు ఆవరణలో బార్ అసిసోయేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి బుధవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ తాపం నుండి రక్షించుకోవడానికి మంచినీరు అత్యవసరమని అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా న్యాయస్థానం పరిధిలో ఉన్న వివిధ ప్రాంతాల నుండి కక్షిదారులు, ప్రజలు వస్తున్న సందర్భంలో వేసవికాలం కారణంగా జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలో చలివేంద్రం ప్రారంభించడం ప్రశంసనీయమని, మంచినీటి సౌలభ్యాన్ని కల్పించడం గొప్ప విషయం అన్నారు. వేసవికాలం మంచినీటి సౌకర్యం కల్పించడం ఒక రకమైన మానవ సేవగా అభివర్ణించారు. వేసవి తాపము నుండి రక్షించుకోవడానికి అందరూ విరివిగా నీటిని తాగాలని, అందుకు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్ శ్రీమతి స్వాతి రెడ్డి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మిలింద్ కాంబ్లీ , అదనపు సీనియర్ సివిల్ జడ్జి చందన, జూనియర్ సివిల్ జడ్జి తరణి, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతలపల్లి జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తాటికొండ రమేష్, కార్యవర్గం, సీనియర్ న్యాయవాదులు రామేశ్వరరావు, హరిహరరావు, శివ చరణ్, రమేష్ బాబు, ఎన్ బాలయ్య సిరికొండ మణి మంతూరి సత్యనారాయణ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.




## రక్తదానం ప్రాణదానంతో సమానం

**నైపుణ్య యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం**

మిరుదొడ్డి, ఏప్రిల్ 02, మనం న్యూస్: రక్తదానం ప్రాణదానంతో సమానమని మిరుదొడ్డి ఎస్.ఐ. పర్శరాములు, బి.ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మిరుదొడ్డి మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మండపంలో నైపుణ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేయడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తాన్ని ఇచ్చినట్లయితే వారి శరీరంలో మళ్లీ రక్తం పుట్టి ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందన్నారు. నైపుణ్య యూత్ ఆధ్వర్యంలో సామాజిక సేవలు చేయడం, ఆర్థిక సాయం చేయడం, అవగాహన సదస్సులు నిర్వహించడం పట్ల ఆర్గనైజేషన్' చైర్మన్ ఐలయ్యను అభినందించారు. సుమారు 100 మందికి పైగా రక్తదాన శిభిరంలో పాల్గొని రక్తదానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనని బ్లడ్ సెంటర్ సిఈఓ లక్ష్మీరెడ్డి తోపాటు వారి బృందం, యూత్ అసోసియేషన్ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో చేసిన సేవలే శాశ్వతం

**సిద్దిపేట ఏసీపీ మధు**

సిద్దిపేట, ఏప్రిల్ 02, మనం న్యూస్: రవాణా శాఖ జిల్లా అధికారిగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన కొండల్ రావుకు రవాణా శాఖ అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. బుధవారం స్థానికి రవాణా శాఖ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆయనను అధికారులు, సిబ్బంది శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మధు, రవాణా శాఖ అధికారి పి. శంకర్ నారాయణలు మాట్లాడారు. విధినిర్వహణలో చేసిన సేవలు శాశ్వతంగా గుర్తుండిపోతాయన్నారు. రవాణా శాఖలో కొండల్ రావు తన విధి నిర్వహణలో శాఖ పరంగా ప్రజలకు ఎంతో సేవలు అందించారని కొనియాడారు. క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్నలను పొందారన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతారన్నారు. వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అనంతరం అధికారులు, సిబ్బంది కొండల్ రావు కుటుంబ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐ ఉపెందర్,రవాణా శాఖ అధికారులు సంతోష్, పురుషోత్తం,క్రిస్టోఫర్, శ్రీనివాస్, సంతోష్ రెడ్డి,నజీర్,ఆర్టియే మెంబర్ సూర్య వర్మ, వివిధ పార్టీల నాయకులు రాముగౌడ్, తిరుపతి రెడ్డి, కృష్ణ తదితరులు ఉన్నారు.





## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన తహసిల్దార్ చంద్రశేఖర్

దౌల్తాబాద్, ఏప్రిల్ 02, మనం న్యూస్: నిరుపేద కుటుంబాలు కూడా సన్న బియ్యం తినాలనే ఆకాంక్షతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉచిత సన్నబియ్యం పంపిణీ చేపట్టారని, ఇది సీ. ఎం రేవంత్ రెడ్డి గొప్ప ఆలోచన అని తహసిల్దార్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గోవిందాపూర్ గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎప్పుడూ లేని విధంగా నిరుపేదలు కూడా సన్న బియ్యం తినే విధంగా ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందని అందుకు చౌకిదారులు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందజేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జహీర్ సీనియర్ అసిస్టెంట్ ప్రభాకర్ ఆర్ ఐ నాగరాజ్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు ఎస్ఎస్ఎల్ అధ్యక్షుడు బండర్లాలు మండల ఉపాధ్యక్షుడు మధ్యలో స్వామి మాజీ సర్పంచ్ చంద్రమౌళి గౌడ్ తో పాటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.